ప్రజాశక్తి

మంగళవారం 15 నవంబర్ 2022 5

శ్రీ సత్యసాయి





స్పందనలో వికలాంగుని సమస్యను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ బసంత్‌కుమార్

'స్పందన' అర్జీలను

నిర్లక్ష్యం చేయొద్దు

కలెక్టర్ బసంత్ కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ప్రజలు అందించే స్పందన అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయకుండా త్వరితగతిన వాటికి పరిష్కారం చూపాలని కలెక్టర్ బసంత్ కుమార్ ఆదేశించారు. సోమవారం నాడు పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన స్పందన (గ్రీవెన్స్) కార్యక్రమంలో డిఆర్ఒ కొండయ్య, పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖతో కలిసి అర్జీలను స్వీకరించారు. అనంతరం స్పందన నిర్వహణపై జిల్లాలోని ఆయా మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. రీఓపెన్ క్యాటగిరీలో అర్జీలు మళ్లీ రాకుండా నాణ్యమైన పరిష్కారం చూపించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులను ఈనెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. ఈ పనులు పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. పనుల పురోగతిపై నిర్లక్ష్యం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధి హామీ ద్వారా గ్రామాల్లో పనిదినాలను మరింత పెంచాలన్నారు. గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయాల సేవలు మరింత మెరుగుపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనుపమ, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, డ్వామా పీడీ రామాంజనేయులు, సిపిఒ విజయ్ కుమార్, వ్యవసాయ అధికారి సుబ్బారావుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మూగజీవాలపై 'ముద్దచర్మం'



◆ పశువుల ప్రాణాలు తీస్తున్న లంపీస్కిన్ ◆ కొనసాగుతున్న ఎద్దుల మరణాలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పశువులపై ముద్ద చర్మం వ్యాధి దాడి చేస్తోంది. ఈ వ్యాధి గత నెల రోజులుగా పాడిరైతులను తీవ్ర కలవరపాటుకు గురి చేస్తోంది. ప్రారంభంలో సాధారణ జబ్బుగానే దీనిని భావించారు. అయితే ఒక్కసారిగా పశువుల ప్రాణాలు పోతుండడంతో తీవ్ర కలవరపాటుకు గురవుతున్నారు. మడకశిర మండల పరిధిలోని అగళి, గుడిబండ, రొళ్ల తదితర మండలాల్లో ఇప్పటికే ఈ వ్యాధితో మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. సోమవారం నాడు గుడిబండ మండలంలో ఓ ఆవు మృతిచెందింది. ఒక్క అగళి మండలంలోని వారం రోజుల వ్యవధిలో 12 పశువులు మృతి చెందాయి. మరికొన్ని దీని బారినపడి ఇబ్బంది పడుతున్నాయి.

ఉమ్మడి జిల్లాలో వ్యవసాయానికి అనుబంధంగా పాడిపరిశ్రమపై ఆధారపడి రైతులు జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయానికి ఎద్దులు, పాడి కోసం ఆవులను మేపుతుంటారు. ఉన్న ఫలంగా వీటికి లంపీస్కిన్ వ్యాధి వ్యాపిస్తోంది. ముందుకు ఈ వ్యాధి ప్రారంభంలో పశువుల కళ్లు, ముక్కు, నోటి నుంచి చొంగకారుతుంది. ఆ తరువాత చర్మం కింద నోటి చిగురు, ముక్కు దూలం మీద గడ్డలు లాంటివి కనిపిస్తాయి. తరువాత మెడ, తొడల దగ్గర లిష్ గ్రంథులు వాచి పొదుగు, రొమ్ము భాగం కీళ్లలో నీరు చేరి పశువు నీరసంగా మారుతుంది. తినడం పూర్తిగా మానేస్తుంది. కనీసం కదిలేందుకు కూడా వీల్లేకుండా కింద పడుకుండిపోతుంది. ఈ వ్యాధి జిల్లాలో అక్టోబర్ నెలలోనే వచ్చినట్లు తెలుస్తోంది. ప్రారంభంలో సాధారణ జబ్బుగానే దీనిని భావించారు. అయితే పశువులు మృత్యువాత పడ తుండడంతో దీనిపై ఆందోళన మొదలైంది. అంటువ్యాధిలా ఇది వ్యాపించి ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి ఇది విస్తరిస్తోంది. ఈ వ్యాధి గుర్రిన పశువు నోరు, నాసిక, కంటి నుంచి కారే ప్రవాల ద్వారా ఈ వైరస్ ఎక్కువ మోతాదులో ఉన్నట్లు తెలుస్తోంది. పశువుల మేత, నీటి తొట్టెల ద్వారా కూడా విస్తరిస్తోంది. పాలుతాగే లేగదూడలకు తల్లపాల ద్వారా లేదా పొదుగుపై ఉన్న చర్మం పొక్కుల ద్వారా సోకుతుందని పశువైద్యాధికారులు చెబుతున్నారు.



లంపీస్కిన్ వ్యాధితో ఈ నెల 10వ తేదీన అగళి మండలంలో మృతి చెందిన ఎద్దు

ముందుగానే గుర్తించాలి

లంపీస్కిన్ వ్యాధిని ముందుస్తుగానే గుర్తించి చికిత్సలు చేయడం ద్వారా కొంత మరణాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని పశు వైద్యాధికారులు చెబుతున్నారు. ఈ వ్యాధికి ఇప్పటి వరకు పూర్తి స్థాయి చికిత్సలు లేని నేపథ్యంలో అవగాహనతో ముందస్తు చికిత్స చేసుకోవడమే మంచిదని సూచిస్తున్నారు. వ్యాధి రాకుండా ముందస్తుగా గోటాపాక్స్ వ్యాక్సిన్, వ్యాధి వస్తే యాంటీ బయాటిక్స్ వాడాల్సి ఉంటుందని సూచిస్తున్నారు.

రాళ్లపల్లిలో ముద్ద చర్మవ్యాధితో ఎద్దు మృతి

మడకశిర : పశువులను కబళిస్తున్న లంపీస్కిన్ మడకశిర నియోజకవర్గంలో కలకలం రేపుతోంది. గుడిబండ మండలం రాళ్లపల్లి గ్రామంలో ఈ వ్యాధితో ఎద్దు మృతిచెందింది. గుడిబండలో పశువుల సంత వారంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్నారు. పశు వైద్యాధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకపోవడం వల్లనే ముద్దచర్మ వ్యాధి మడకశిర ప్రాంతంలో ప్రబలిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పశువుల మృతిపై రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి పశు వైద్యశాలను సందర్శించి ఆ తరహా చికిత్స అందించి వ్యాధిని అరికట్టాలని పశు వైద్యాధికారి జయకుమార్‌ను కోరారు.



సోమవారం నాడు గుడిబండ మండలం రాళ్లపల్లి గ్రామంలో మృతి చెందిన ఎద్దు

బకాయిలు చెల్లించే వరకు సమ్మె విరమించం

సిఐటియు రాష్ట్ర నాయకులు జి.ఓబులు

ప్రజాశక్తి-తాడిమర్రి

సత్యసాయి తాగునీటి పథకంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె విరమించబోమని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కరించాలని మండలంలోని సత్యసాయి తాగునీటి పథకం వద్ద చేపట్టిన ఆందోళన సోమవారానికి 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని కార్మికులు 18 రోజులుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. 24 ఏళ్ల నుంచి కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుని సమస్యలు పరిష్కరించకుండా తీరని అన్యాయం చేయడం బాధాకరమన్నారు. దాదాపు 572 మంది కార్మికులకు గ్రాట్యుటీ, పెండింగ్ వేతనాలు, ఇఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరమన్నారు. సమస్యలు పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ, కలెక్టర్ లిఖిత పూర్వకంగా రాసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. అవసరమైతే జైలుకు వెళ్లడానికైనా కార్మికులు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, సుధాకర్, రామకృష్ణ, తిరుపాలు, ఆచారి రవికుమార్, మహేశ్వర్‌రెడ్డి, ఓబుళపతి, తదితర కార్మికులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న సత్యసాయి తాగునీటి సరఫరా కార్మికులు

'రైతు కోసం తెలుగుదేశం' విజయవంతం

రామగిరి : మండలంలో మాజీమంత్రి పరిటాల సునీత చేపట్టిన రైతు కోసం తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలు, కార్యకర్తలకు టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని గరిమాకులపల్లి నుంచి పేరూరు వరకు సుమారు 18 కిలోమీటర్లు రైతుల కోసం పాదయాత్ర చేస్తే మహిళలు ముగ్గులు వేసి హారతులు పట్టి స్వాగతం పలికి మాజీమంత్రి వెంట నడిచారన్నారు. అంతేగాకుండా ప్రతి గ్రామంలోని అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీగానీ, బీమా, డ్రిప్‌పరికరాలు అందడం లేదని వాపోయారు. ప్రభుత్వ వెంటనే రైతులు, ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి, తెలుగు యువత అధ్యక్షులు ఎల్.శ్రీధర్‌నాయుడు, గుర్రం శీను, శ్రీరామ్‌నాయక్, రఘురాం, మనోహర, తదితరులు పాల్గొన్నారు.

రైతుయాత్ర కాదు..రాజకీయ యాత్ర.. : వైసిపి

రామగిరి : మాజీమంత్రి పరిటాల సునీత చేసింది రైతుయాత్ర కాదని.. రాజకీయ యాత్ర అని వైసిపి మండల కన్వీనర్ రమేష్ విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్ర చేసేటప్పుడు పోలీసుల అనుమతి తీసుకోవడం కనీస బాధ్య అన్నారు. పోలీసులకు విలువ ఇవ్వకుండా పాదయాత్ర చేయడం ఎంత వరకూ సమంజసమని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న పల్లెలను కక్షల వైపు మళ్లించాలనే దురుదేశంతోనే పాదయాత్ర చేస్తున్నారని ఆరోపించారు. ఉనికి కోల్పోతున్నామన్న భయంతోనే ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. గతంలో 25 ఏళ్లుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న మీరు ప్రజలు, రైతుల కోసం ఏంచేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మీ హయాంలో కనీసం తాగేందుకు నీరు కూడా లేకుండా చేశారన్నారు. ఇప్పటికైనా వ్యక్తిగతంగా కాకుండా ప్రజల కోసం కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

అంగన్వాడీల్లో మౌలిక వసతులకు వినతి

కదిరి టౌన్ : అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం పట్టణంలోని సచివాలయం వార్డ్ అడ్మిన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల కు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జగన్మోహన్, హరినాథ్ రెడ్డి, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఉష, విమల, సుమలత, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

తాడిమర్రి : ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని అగ్రహారం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడంతోపాటు ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈసందర్భంగా స్థానికులు పలుసమస్యలను విన్నవించగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఓబిరెడ్డి, ఎంపిపి పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి


ప్రజాశక్తి-కనగానపల్లి

అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని రైతుసంఘం మండల కార్యదర్శి కదిరప్ప, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జెవి.రమణ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పివి.రమణకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పెద్ద ఎత్తున వర్షాలు కురవడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. వెంటనే నష్టపోయిన రైతులకు నష్టపరిహారంతోపాటు బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జగనన్న కాలనీల్లో పేదలు నిర్మించుకుంటున్న ఇళ్లకు చెల్లించే బిల్లుల్లో అవతవకలను నివారించాలన్నారు. అలాగే స్వచ్ఛ భారత్ కార్మికులు, సత్యసాయి తాగునీటి పథకం కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అటవీ భూములను సర్వే చేసి కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



కనగానపల్లిలో తహశల్దార్ రమణకు వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు, రైతుసంఘం నాయకులు

రాప్తాడు : అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని ఎపి రైతుసంఘం మండల అధ్యక్షులు పోతలయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం తహశీల్దార్ లక్ష్మానాయక్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా చాలామంది రైతులు వివిధ రకాల పంటలుసాగు చేసి అధిక వర్షాలకు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుతం రబీ సీజన్‌లో పంట పెట్టుకోవడానికి డబ్బులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల నుంచి రూ.35 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం చంద్రశేఖర్‌రెడ్డి, గాండ్లపర్తి శ్రీనివాసరెడ్డి, పోతలయ్య, రామకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, పెద్దిరెడ్డి, నారాయణ, నాగభూషణ పాల్గొన్నారు.



రాప్తాడులో తహశీల్దార్ లక్ష్మానాయక్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న రైతుసంఘం నాయకులు

ఇతరులను ఎస్టీ జాబితాలో చేరిస్తే సహించం

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చితే సహించేది లేదని జీవో 52ను రద్దు చేయాల్సిందేనని గిరిజన జేఏసీ ఆధ్వర్యంలో గిరిజనులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని హనుమాన్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద గేట్లు మూసినా, బలవంతంగా కలెక్టర్ కార్యాలయానికి చొచ్చుకెళ్లారు. పోలీసులు నివారించాలని చూసిన వీలు కాలేదు. కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించి నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటినా గిరిజనుల బతుకులు మారలేదన్నారు. ఇప్పుడున్న ఎస్టీ హక్కులను హరించాలని చూస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వం నియమించిన శామ్యూల్ ఆనంద్ ఏక సభ్య కమిషన్ ను ఉపసంహరించుకోవాలన్నారు. తమ కన్నా అన్ని విధాలా అభివృద్ధి చెందిన బోయ, వాల్మీకి, బెంతు, ఒరియా సామాజిక వర్గాలకు ఎస్టీ జాబితాలో చేర్చితే తాము తీవ్రంగా నష్టపోతామన్నారు. భాష, సంస్కృతి, ఆహార అలవాట్లు, సాంప్రదాయాలు, భౌగోళిక పరిస్థితులు పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రభుత్వం 52 జీవోను రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ బసంత్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల జేఏసీ నాయకులు మల్లిఖార్జున నాయక్, రమేష్ నాయక్, కాలే నాయక్, పాలే జయరాం నాయక్, శివ శంకర్ నాయక్, రవి నాయక్, కృష్ణా నాయక్, గోపాల్ నాయక్, రంగా నాయక్ పాల్గొన్నారు.

కళాశాల భవననిర్మాణాన్ని పూర్తి చేయాలి

ప్రజాశక్తి - బుక్కపట్నం

మండల కేంద్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో గోడలకే పరిమితమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో 250 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. కళాశాలకు సొంత భవనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించినప్పటికీ నిధులు చాలక పోవడం, బిల్లులు మంజూరు కాకపోవటం తదితర కారణాలతో అసంపూర్తిగా నిలిచిపోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిధులు మంజూరు చేయించుకుని భవన నిర్మాణాన్ని పూర్తి చేయించి అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ కుమార్, గుణకాంత్, జయచంద్ర పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం

వారోత్సవాల ప్రారంభంలో ఎమ్మెల్యే అనంత



గ్రంథాలయ వారోత్సవాల ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమా మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

గ్రంథాలయాల సేవలను విద్యార్థులు, నిరుద్యోగులు, పాఠకులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. సోమవారం నాడు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రారంభించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, పాఠకులతో వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఈ స్థాయిలో ఉన్నామంటే గ్రంథాలయాల వల్లనే అన్నారు. గ్రంథాలయాల్లో పుస్తకాలు చదివి అనేక విషయాలు తెలుసుకున్నట్లు చెప్పారు. పుస్తక పఠనం చేయడం ద్వారా జ్ఞాపకశక్తి పెంపొందుతుందని తెలియజేశారు. విద్యార్థులు, నిరుద్యోగులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ, మాజి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం.మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కబ్జాలపై చర్యలు తీసుకోవాలని వినతి



కమిషనర్ మల్లికార్జునకు వినతిపత్రం సమర్పిస్తున్న టిడిపి నాయకులు

ధర్మవరం టౌన్ : పట్టణంలోని రెవెన్యూ, మున్సిపల్ రిజర్వ్ స్థలాల్లో అక్రమ కట్టాలు, కబ్జాలను ఆపాలని టిడిపి నాయకులు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు వినతిపత్రం అందజేశారు. ఈ నాయకులు మాట్లాడుతూ పట్టణంలో పెద్దఎత్తున రెవెన్యూ, మున్సిపల్ స్థలాలు కబ్జాదారుల కబంధ హస్తాల్లోకి వెళ్తున్నాయన్నారు. ప్రభుత్వ స్థలాలను రక్షించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవపురంలో పుట్టపర్తి రహదారి పక్కన ఉన్న ఆర్అండ్‌బి స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే గత టిడిపి హయాంలో స్థానికుల ఫిర్యాదు మేరకు పునాదులను తొలగించామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కొందరు అధికార పార్టీ నాయకులు ఆ స్థలాలను అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకోవడంతోపాటు మునిసిపల్ ప్లానింగ్ అనుమతి తీసుకుని నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటం బాధాకరమన్నారు. ఇప్పటికైనా స్పందించి ఆర్‌ఆండ్‌బి, మున్సిపల్ రిజర్వు స్థలాలను ఆక్రమించుకుని నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంతోపాటు భూకబ్జాలను ఆపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, ఫణికుమార్, బోయ రవిచంద్ర, పురుషోత్తంగౌడ్, చింతపులును పెద్దన్న, పరిశే సుధాకర్, భీమనేని ప్రసాద్‌నాయుడు, నాగూరుస్సేన్, కేశగాల శీన, రాళ్లపల్లి షరీఫ్, రామకృష్ణ, హుస్సేన్, తోట వాసుదేవ సురేష్, నాగేంద్ర పాల్గొన్నారు.

ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

కదిరి టౌన్ : ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పేర్కొన్నారు., కదిరి రూరల్ మండలం ముత్యాలచెరువు గ్రామ సచివాలయం పరిధిలోని ఏకాలచెరువుపల్లి, ఏకాలచెరువు కొత్తపల్లి, వరిగిరెడ్డిపల్లి, గొల్లోల్లచెరువు, క్వాటర్స్‌లో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, జెడ్పీటీసీ రాధాబాయి, ఎస్ఎండి ఇస్మాయిల్, సర్పంచి శుభలేఖవిశ్వనాథ్, ఎంపీటీసీ లక్ష్మీబాయి, మండల కన్వీనర్ ప్రకాష్, కౌన్సిలర్ కృపాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇంద్రారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మారని అధికారుల తీరు

నంబుల పూలకుంట : జిల్లా సరిహద్దు మండలమైన నంబులపూలకుంట మండలంలో అధికారుల తీరు మారలేదు. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవటంతో ఇక్కడి అధికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమం పట్ల మండల స్థాయి అధికారులకు చిత్తశుద్ధి కరువైంది. స్పందన కార్యక్రమానికి అధికశాతం మండల అధికారులు డుమ్మా కొడుతున్నారు. ప్రతి సోమవారం ఇదే పద్ధతి కొనసాగుతోంది. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ, ఎఒ, ఇద్దరు హాస్టల్ వార్డన్లు తప్ప మిగిలిన అధికారులు గైర్హాజరయ్యారు. వివిధ సమస్యల మీద స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజలు, రైతులు అధికారులు లేకపోవడంతో నిరాశతో వెనుతిరిగారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వచ్చే స్పందన కార్యక్రమానికైనా మండల స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆదర్శనీయుడు వాల్మీకి మహర్షి

కొత్తచెరువు : నేటి సమాజంలో ప్రజలు వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నారేపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. సర్పంచి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, సర్పంచి ఇందిరమ్మ, అగ్రి అడ్వైజర్ జిల్లా చైర్మన్ రమణారెడ్డి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, జిల్లా వాల్మీకి సంఘం కన్వీనర్ గంగాధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాల్మీకి శంకర్, వైసీపీ నాయకులు రెడ్డప్ప రెడ్డి, మటన్ శంకర్, ప్రొఫెసర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థికసాయం

కదిరి టౌన్ : వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ కదిరి పట్టణం గాంధీనగర్ చెందిన అబ్దుల్ రషీద్ కుమార్తె వివాహానికి ఆర్థికసాయం అందజేశారు. పట్టణ అధ్యక్షుడు బాహుద్దీన్ ఆధ్వర్యంలో తన తల్లి చంద్రమ్మ ద్వారా 10 వేల రూపాయలను రషీద్ కుటుంబానికి అందజేశారు, దినసరి కూలీగా తోపుడు బండిలో కూరగాయలు విక్రయించే రషీద్ తన కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం కావాలని ఆ వార్డు కౌన్సిలర్ కెఎస్ దిల్షాదున్నీసాను కోరగా వారు డాక్టర్ బత్తల హరి ప్రసాద్‌ను సంప్రదించారు. స్పందించిన ఆయన రూ 10 వేలను వైసిపి పట్టణ అధ్యక్షులు కె ఎస్. బహవుద్దీన్ ద్వారా తన తల్లి చంద్రమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి స్థానిక నాయకులు వలి, రహంతుల్లా, మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి పూర్వ వైభవం తెద్దాం : బికె

పెనుకొండ : తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువద్దామని టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధి పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలోని పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జులు, యూనిట్ ఇన్‌ఛార్జులతో సోమవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఇన్‌చార్జుల బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కదిరి విద్యార్థుల ప్రతిభ

కదిరి టౌన్ : సెకండ్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో కదిరి విద్యార్థులు ప్రతిభ కనపర్చినట్లు మాస్టర్ అక్బర్ అలీ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో సెకండ్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో బ్లాక్ బెల్ట్ ఈవెంట్లో పవన్ కుమార్ గోల్డ్ మెడల్, సాయి తేజ స్కూల్ విద్యార్థి నాజిష్ బ్లూ బెల్ట్ విభాగంలో బ్రాంచ్ మెడల్, అమ్మాయిల కటాస్ విభాగంలో బాలికల కళాశాల విద్యార్థి మాదిహ గోల్డ్ మెడల్ , శాంతినికేతన్ స్కూల్ విద్యార్థిని ఆఫషార్ సిల్వర్ మెడల్ సాధించారన్నారు. శ్రీలంక నుంచి విచ్చిన శ్రీలంక ఒకినవా కరాటే ప్రెసిడెంట్ హనిషి బెనిడిక్ట్ చేతుల మీదుగా వీరు మెడల్స్, సర్టిఫికెట్లు అందుకున్నారని చెప్పారు.

భూ సమస్యలు పరిష్కరించాలి

తలుపుల : భూ సమస్యలు పరిష్కరించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు వారి భూ సమస్యల పైన సంవత్సరాల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. కొరుగుటపల్లి గ్రామానికి చెందిన నిర్మల అనే మహిళా రైతు సమస్యను పరిష్కరించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక అధికారుల తీరుపై కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హసన్, రమణ, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

27న కురుబల ఐక్యతా సమావేశం

పెనుకొండ : ఈనెల 27న జిల్లా కేంద్రంలో కురువల ఐక్యతా సమావేశాన్ని నిర్వహిస్తున్నామని పార్టీలకతీతంగా జిల్లాలోని కురువ సోదరులు ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా కురువ సంఘం నాయకులు సామకోటి ఆదినారాయణ కోరారు. సోమవారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 32 మండలాల్లో పార్టీలకతీతంగా జిల్లా స్థాయిలోనూ, మండలాల స్థాయిలోనూ కమిటీలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పుట్టపర్తిలో ఈనెల 27న నిర్వహించే భారీ బహిరంగ సభకు పార్టీలకతీతంగా ప్రతి మండలం నుండి అత్యధిక సంఖ్యలో కురువ సోదరులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలమర్ల కమ్మన్న, కేసాని ఆదినారాయణ, క్రిష్టప్ప కె.వి.ప్రసాద్, మల్లికార్జున, నాగేంద్ర, శీన తదితరులు పాల్గొన్నారు.

'వాల్మీకి అధ్యయన' కమిటీ చైర్మన్ పర్యటన

మడకశిర : రాష్ట్ర వాల్మీకి అధ్యయన కమిటీ చైర్మన్ ఆనంద్ కుమార్ శామ్యూల్ మడకశిర ప్రాంతంలో సోమవారం పర్యటించారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న డిమాండ్ల నేపథ్యంలో వాల్మీకుల యొక్క స్థితిగతులను అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో ఆ అధ్యయన కమిటీ ఛైర్మన్ సోమవారం మడకశిర నియోజకవర్గంలోని అగళి మండలం దాసేగౌడనహళ్లి, రోళ్ళ మండలం బాజయ్యపాలెం గ్రామంలో పర్యటించారు. అక్కడ నివాసమున్న వాల్మీకుల జీవన విధానం, వారి స్థితిగతుల గురించి ఆరా తీవారు. వృద్ధులతో కమిటీ చైర్మన్ పలు వివరాలను అడిగి తెలుసు కున్నారు. వీరి వెంట అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ మధుసూదన్, ఎడిసిసి బ్యాంకు మాజీ అధ్యక్షుడు వీరాంజనేయులు, స్థానిక నాయకులు మోహన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల కోసం ధర్నా

అమరాపురం : మండల పరిధిలోని భూపసముద్రం దళితులకు ఇంటి పట్టాల కోసం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డీటీ తమకు పక్కాగృహాలు మంజూరు చేసిందని రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేస్తే నిర్మాణాలు ఆర్డీటీ అధికారులు చేపడతారని చెప్పారు. అధికారులు స్పందించి దళితులకు ఇళ్లపట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు సర్పంచి నాగవేణి జితేంద్ర ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

వంతెన నిర్మించండి

ఓబుల దేవర చెరువు : మండలంలోని సున్నంపల్లి వద్ద సోమావతి నదిపై ఉన్న పురాతన వంతెన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయిందని నూతన వంతెన నిర్మించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో పోలప్పకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబులరెడ్డి, నాయకులు రాజారెడ్డి, షాను, ఆరిఫ్ ఖాన్, కంచి సురేష్‌తో పాటు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

'కవికాకి' జై సీతారాం జీవితం ఆదర్శం


సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ప్రముఖ కవి, కవికాకి బిరుదాంకితుడు జై సీతారాం జీవితం సమాజానికి ఆదర్శం కావాలని ప్రముఖ కవులు రచయితలు పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తి సాయి ఆరామం లో జై సీతారాం 98వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ సత్య సాయి జిల్లా సాహితీ స్రవంతి కన్వీనర్ హరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తొలుత రచయితలు కవులు జై సీతారాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి ఏలూరు యంగన్న మాట్లాడుతూ 1940 సంవత్సరంలో రోద్దం మండలంలోని కోగిర గ్రామంలో జైసీతారాం జన్మించారని కవి కోకిల అనే బిరుదు ఇస్తామంటే దానిని తిరస్కరించి కవి కాకి అనే బిరుదును తీసుకున్నానిని తెలిపారు. వాస్తవాన్ని నమ్మిన వ్యక్తిగా అజ్ఞాత కవిగా ఉండిపోయాడని జై సీతారాం సాహిత్యాన్ని బయటకు తేవడానికి రచయితలు సాహితీవేత్తలు కృషి చేయాలని కోరారు. ఆయన శత జయంతి వేడుకల సందర్భంగా ఆయన సాహిత్యాన్ని పుస్తక రూపంలో తేవడానికి తన వంతు కషి చేస్తానని చెప్పారు. ఆయన రచనలలో అనంతపురం మాండలికానికి ఒక ఆదరణ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రొఫెసర్ సమ్మెట మాధవరాజు, ప్రముఖ కళాకారుడు కోగిర జయచంద్రారెడ్డి, పెద్దారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లోచర్ల విజయభాస్కర్ రెడ్డి, రచయిత సడ్లపల్లి చిదంబ రెడ్డి, వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, గంగాద్రి, జానపద కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, కళాకారులు ముత్యాలప్ప, అల్లా బకాష్ సాహితీ స్రవంతి నియోజకవర్గ కన్వీనర్ రమేష్ బాబు, రచయిత శ్రీవాణి ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు


రొద్దంలో బాలల దినోత్సవ వేడుకలు

హిందూపురం : పట్టణంలోని వివిధ పాఠశాల, కళాశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పాంచజన్య పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు, నందకుమార్, భాస్కర్, గాయిత్రి తదితరులు పాల్గొన్నారు. ఆల్‌ఆమీన్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ రియాజ్, హెచ్ఎం న్యామతున్నీసా, వివేకానంద మిలీనియం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ బైసానిరాంప్రసాద్, రినాల్డ్ ఇంగ్లీష్ మీడియంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు ముస్తఫా అలీఖాన్, హెచ్ఎం బీబీ జాన్, మనస్వీ, ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ మల్లికార్జున, హెచ్ఎం నాగరత్న, బాలయేసులో జరిగిన కార్యక్రమంలో వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, శారద, ప్రతాప్‌రెడ్డి, సువర్ణభారతి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నీలకంఠరెడ్డి, అనీల్ కుమార్ పాల్గొన్నారు. దీప్తి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అబ్రహీమ్ కుట్టి అంకుల్, దీపు, లూసి, వేణు విద్యావిహార్‌లో జరిగిన కార్యక్రమంలో వేణుగోపాల్ పాల్గొన్నారు.

గోరంట్ల : పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇర్షాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : బాలల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని లాలేపల్లి గ్రామంలోని ఉపాధ్యాయులు నంజప్ప కుమార్తె సునీత గీచిన 100 పైగా చిత్రాలను సోమవారం స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రదర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు మండలంలోని ప్రముఖులు ఈ ప్రదర్శనను తిలకించి సునీతకు అభినందనలు తెలిపారు. ఈ ప్రదర్శనలో ఉపాధ్యాయులు అలీముల్లా, అతావుల్లా తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని పాముదుర్తి జడ్పీ హైస్కూల్‌లో పాముదుర్తి భయపరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా శ్యాం ప్రసాద్ రెడ్డి, రామచంద్రారెడ్డి వ్యవహరించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భయపు రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమాలను మండల వ్యాప్తంగా కొనసాగిస్తామని తెలిపారు.

తలుపుల : మండల కేంద్రంలోని 3వ అంగన్వాడి కేంద్రంలో నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు నిహారిక, లక్ష్మీదేవి అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమడగూరు : మండలంలోనిగుండువారిపల్లి సమీపంలో ఉండే కస్తూరిబా బాలికల పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవ వేడుకలను ఎంఇఒ జాన్ రెడ్డప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒ అంబికా, వెల్ఫేర్ అసిస్టెంట్ వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రొద్దం : మండలంలోని ఆర్. మరవపల్లిలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకల ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గోపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులుపాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు : మండల పరిధిలోని కొండకర్ల సెక్టార్ పరిధిలోని అంగనవాడి సెంటర్లో బాలల దినోత్సవాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగిరెడ్డి గారి జయమ్మ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీలు భారతి, విజయమ్మ, రహమతున్నిసా, రత్నమ్మ, మణిమాల తులసి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని బీడుపల్లి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల పరిరక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, ఇమ్యూనికేషన్ అధికారి కృష్ణయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి రమణ, చైల్డ్ డెవలప్మెంట్ అధికారి శాంత లక్ష్మి, సచివాలయ సమన్వయకర్త మహేష్ ,చైల్డ్ లైన్ అధికారి శ్రీనివాసులు, దిశా సబ్ ఇన్స్‌పెక్టర్ ఇక్బాల్ జిల్లా అధికారి మాధవ, ఉన్నత పాఠశాల హెచ్ఎం రహంతుల్లా పాల్గొని ప్రసంగించారు.

ఆసుపత్రి ఆవరణంలో బయోమెడికల్ వ్యర్థాలు


ఆసుపత్రి ఆవరణంలో ఉన్న వ్యర్థాలు

లేపాక్షి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బయో మెడికల్ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ కన్పిస్తున్నాయి. వాటి వల్ల అనేక ప్రమాదాలు జరుగుతాయని తెలిసినా ఆసుపత్రి ఆవరణంలోనే పారవేశారు. బయో మెడికల్‌వేస్ట్‌ను ఇష్టారాజ్యంగా పారేస్తున్నారని, దీనిని అరకట్టక పోతే ప్రజలు అనారోగ్యం పాలవుతారని వీటిని పశువులు తినే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యర్థాలను వేసిన సమీపంలోనే అంగన్వాడీ కేంద్రం కూడా ఉందని అక్కడి పిల్లలు వీటి ద్వారా ప్రమాదం బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇపటికైన అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రపంచ చక్కెర వ్యాధి దినోత్సవం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీలో ఉన్న మధు కంటి వైద్యశాలలో సోమవారం ప్రపంచ చక్కర వ్యాధి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విశ్రాంత కంటి వైద్యాధికారి నరసింహులు లాప్టాప్ ద్వారా చక్కెర వ్యాధిపై వచ్చే కంటి జబ్బులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్లైడ్స్ ద్వారా అవగాహన కల్పించారు. ముఖ్యంగా కంటి నరం జబ్బుతో చూపునే కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. చక్కెరవాదిని తొలిదశలోనే గుర్తించాలన్నారు. లేకుంటే కంటి చూపు పూర్తిగా తగ్గే అవకాశం ఉందన్నారు. చక్కెర వ్యాధి వల్ల కంటి చూపు సమస్యలు తాత్కాలికమైనవని, అయితే సరిదిద్దుకునేందుకు ప్రయత్నం చేయాలన్నారు. అదేవిధంగా చక్కెర వ్యాధిగ్రస్తులు తమ రక్తంలో మామూలు స్థాయిలో గ్లూకోస్ ఉన్నప్పుడు మాత్రమే దృష్టి లోపాలను పరిరక్షించుకోవాలని తెలిపారు. కావున క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకుని సలహాలతోపాటు చికిత్స పొందితే కంటిచూపును కాపాడుకోవచ్చన్నారు.

ఏపీ సీడ్స్‌కు 'పురుగు'

ప్రజాశక్తి - నంబులపూలకుంట

రబీ సీజన్లో సబ్సిడీతో పంపిణీ చేసే విత్తన వేరుశనగకు పురుగుపట్టింది. విత్తనకాయలు తీసుకువెళ్లడానికి వచ్చిన రైతులకు పురుగుపట్టిన వేరుశనగ ఉన్న బస్తాలు ఇవ్వటంతో విస్తుపోయారు. మండల పరిధి గోకనపల్లి పంచాయతీలోని రైతు భరోసా కేంద్రం వద్ద సబ్సిడీ విత్తనకోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు విత్తనవేరుశనగ ఎప్పుడు ఇస్తారో అని అడగటానికి సోమవారం వచ్చారు. అదే సమయంలో విత్తనకాయల లారీ రాగానే రైతులు ఎంతో ఆశతో రైతు భరోసా కేంద్ర వద్ద వ్యవసాయ శాఖ సహాయకులు సమక్షంలో విత్తన కాయలను పరిశీలించారు. బస్తాల్లోని వేరుశనగ కాయలకు పురుగుపట్టినట్లు గమనించారు. వాటిని పరిశీలించిన రైతులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కొన్ని కాయలు పురుగుపట్టాయి. మరికొన్ని కుళ్లిపోయాయి. వాటిని తిని చూడగా చేదుగా అనిపించాయి. దీంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి విత్తనకాయలను విత్తితే రైతుల తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఈసందర్భంగా రైతు సంఘం నాయకుడు నాగిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏపీ సీడ్స్ వారు పురుగు పట్టిన విత్తనకాయలు సరఫరా చేయడం దారుణమన్నారు. వీటిని వెనక్కు పంపి నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ అధికారి లోకేష్ రెడ్డి రైతు భరోసాకేంద్రానికి వచ్చి విత్తనకాయల నాణ్యతను పరిశీలించారు. ఈసందర్భంగా కొంతమంది రైతులు మాట్లాడుతూ తామురిజిస్ట్రేషన్ చేసిన డబ్బులు తిరిగి ఇవ్వాలని బయట ప్రైవేటు వ్యక్తుల చేత నాణ్యమైన విత్తన కాయలు కొనుగోలు చేసుకుంటామని అన్నారు. వీటిని వెనక్కి పంపుతామని విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపి నాణ్యమైన విత్తనకాయలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.


వేరుశనగ నాణ్యతను పరిశీలిస్తున్న రైతులు, అధికారులు

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం


పెనుకొండలో గ్రంథాలయ వారోత్సవాలు

కొత్తచెరువు : గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చెన్నకృష్ణారెడ్డి తెలిపారు గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం గ్రంథాలయ అధికారి జయరాం అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి గ్రంథాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం శివయ్య, రిటైర్డ్ ఎంపీడీవో మహమ్మద్ కెపి కుమార్, పుట్టపర్తి గ్రంథాలయ అధికారి వెంకటరమణ, పాఠకులు బుగ్గనబాషా తదితరులు పాల్గొన్నారు.

పరిగి : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో వారోత్సవాలను అధికారి విజయభారతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పంచాయతీ అధికారులు సాదిక్ అహ్మద్, గౌస్ అహ్మద్‌పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో సోమవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఈసందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె. మహబూబ్ బాషా , రిటైర్డ్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు షమివుల్లా, విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు .

రొద్దం : మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించినట్లు గ్రంథాలయ అధికారి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీపీ చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తిమ్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

తనకల్లు : గ్రంథాలయ అధికారి ఎస్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

హిందూపురం : పట్టణంలోని గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. గ్రంథాలయాధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ గంగప్ప, గ్రంథాలయాభివృద్ధి కమిటీ సభ్యులు గంగాధర్, రిటైర్డ్ సిండికేట్ బ్యాంకు మేనేజర్ శొంఠి జయప్రకాష్, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : పట్టణంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఇబ్రహీం ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : స్థానిక గ్రంథాలయ అధికారి హహబూబ్‌బాషా ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లక్ష్మీబాయి, ఉర్దూ స్కూల్ హెచ్ఎం తాబూస బేగం, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొన్నారు

మడకశిర : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను సోమవారం స్థానిక గ్రంథాలయంలో ఎంఇఒ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

రొద్దం : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందాడు. రెండు రోజుల క్రితం లేపాక్షి నవోదయ పాఠశాల ముందు రోడ్డు ప్రమాదంలో మండలంలోని ఆర్. కొట్టాల గ్రామానికి చెందిన ఎర్రిస్వామి కుటుంబ సభ్యులు ముగ్గురు గాయపడ్డారు. అందులో కుటుంబ యజమాని ఎర్రిస్వామి (45) బెంగళూరు లో చికిత్స పొందుతు సోమవారం తెల్లవారు జామున మృతిచెందాడు. ఇంటి పెద్దదిక్కును కోల్పోవటంతో కుటుంబసభ్యుల రోదనలు కంటతడి పెట్టించాయి.

కర్నాటక మద్యం స్వాధీనం

చిలమత్తూరు : కొడికొండ చెక్ పోస్ట్ వద్ద జాతీయ రహదారిపై సోమవారం సెబ్ పోలీసులు నిర్వహించిన తనిఖీలలో కర్నాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు. అతని వద్ద నుండి 93 కర్నాటక మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ ఎస్ఐ ఓం సింహ తెలిపారు.

వృద్ధురాలి అదృశ్యం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని మారుతీనగర్‌కు చెందిన పుల్లమ్మ (90) ఐదు రోజుల నుంచి కనిపించలేదని కుటుంబ సభ్యులు సోమవారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈనెల 16న ఇంటి నుంచి బయటకు వెళ్లిందని, రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాలను గాలించామని ఫిర్యాదులో పేర్కొన్నారు. బంధువులు, తెలిసినవాళ్ల వద్ద వెతికినా కనిపించకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వృద్ధురాలి ఆచూకీ తెలిస్తే ఫోన్..63001 86011, 95810 54127 నెంబర్లకు పోన్ చేయాలన్నారు.

రాత్రికిరాత్రే పచ్చని చెట్టు నరికివేత

పుట్టపర్తి రూరల్: మండల పరిధిలోని వెంగళమ్మ చెరువు గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రధాన రహదారికి పక్కనే గల రావి చెట్టును ఆదివారం రాత్రి నరికి వేశారు. వెంగళమ్మ చెరువు గ్రామానికి చెందిన మురారి వీరనారప్ప సర్వే నెంబర్ 247 -2 లో ప్రధాన రహదారికి అనుకుని ఉన్న రావి చెట్టు, వేప చెట్టుకు అరుగు కట్టించాడు. అక్కడ ప్రజలు సేద తీరేవారు. అయితే కొన్నాళ్ల క్రితం వేప చెట్టుకు నిప్పుపెట్టడంతో అది ఎండిపోయింది. ప్రస్తుతం ఉన్న రావి చెట్టును జబ్బార్ అనే వ్యక్తి రాత్రికి రాత్రే నరికి వేయించాడనివీర నారప్ప ఆరోపించారు. ఈ విషయంపై తహశీల్దార్‌కు, రూరల్ పోలీస్ స్టేషన్‌కు, ఫారెస్ట్ ఆఫీసుకు సోమవారం ఫిర్యాదు చేసినట్లు వీరనారప్ప తెలిపారు. చెట్లు ఉన్న స్థలం కోసం జబ్బర్ అనే వ్యక్తి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. అతనిపై చర్యలు తీసుకోవాలని వీరనారప్ప అధికారులను కోరారు.

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం

పుట్టపర్తి రూరల్. : జిల్లా నలుమూలల నుండి ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు ఎస్పీ రామకృష్ణ ప్రసాద్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరించారు. రస్తా వివాదాలు, కుటుంబ కలహాలు, అదనపు కట్నం కోసం వేదింపులు, ఉద్యోగ మోసాలు, భూవివాదాలు, ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలు ,ఇలా తమకున్న సమస్యలను బాధితులు ఎఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ధర్మవరం టౌన్ : ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపినప్పుడే ఆరోగ్యవంతులు జీవించగలరని గైనకాలజిస్ట్ ఎస్.రాధ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎస్ఎల్వీ మార్కెట్ వద్ద ఉన్న అమృత సాయి ఆసుపత్రిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధ వివిధ రకాల వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను వివరించారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మహేశ్వరి మాట్లాడుతూ ఈ శిబిరంలో వందమంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

పరిగి : మండలంలో వివిధ సంఘటనలో గాయపడిన కుటుంబాలను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ సోమవారం పరామర్శించారు. మండల కేంద్రంలోని టిడిపి కార్యకర్త నాగభూషణం తల్లి ప్రమాదంలో గాయపడే ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందగా సవితమ్మ పరామర్శించారు. మైదా ఎంపీటీసీ కుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఎంపిటిసి సోమప్ప తల్లి మృతిచెందగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవ నాయుడు, చౌడప్ప, శ్రీనివాసులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నృత్యోత్సవంలో ధర్మవరం నాట్యకళాకారుల ప్రతిభ

ధర్మవరం టౌన్ : బెంగళూరులో యలహంకలోని అంబేద్కర్ భవనలో వాగ్దేవి సంస్థ ఆదివారం రాత్రి నిర్వహించిన కార్తీక కృత్యోత్సవంలో ధర్మవరం శ్రీలలిత నాట్యకళానికేతన్ బృందం ప్రతిభ కనబరిచినట్లు నాట్యగురువులు బాబూబాలాజీ, కమలా బాలాజీ తెలిపారు. కళానికేతన్ రామ మలాలిత్యతోపాటు 11మంది విద్యార్థినులు నాట్యంలో ప్రతిభను ప్రదర్శించి కార్తీక నంది అవార్డులను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు:కదిరి

I.A.120/2022 in O.S.No.19/2022

Between:

ఎ.రోషన్ అలి మరియు ఇతరులు ...పిటీషనర్స్/వాదులు

మరియు

మదనపల్లి చాంద్‌బాషా మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,

R3) మదనపల్లి జబివుల్లా @ బి.జబీవుల్లా S/o చాంద్‌బాషా, డోర్‌నెం:9-227-2, ఫస్ట్‌ఫ్లోర్, మేకలమాబు వీధి, కదిరి, శ్రీసత్యసాయి జిల్లా.

3వ రెస్పాండెంట్‌కు నోటీసు

పై అర్జీలో మూడవ రెస్పాండెంట్ అయిన మీకు ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా మీ హాజరు నిమిత్తమై పై కోర్టువారు పై అర్జీని 6-12-2022వ తేదిన వాయిదా వేసియున్నారు. కావున మీరు 6-12-2022వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరు కావలయును. అట్లు హాజరుకాని పక్షములో పై కోర్టువారు పై అర్జీని మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

స్థలం:కదిరి
వాయిదా:6-12-2022.

ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, బి.ఎ., బి.ఎల్.,
పిటీషనర్స్ తరపు వకీలు, కదిరి, శ్రీసత్యసాయి జిల్లా.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు:కదిరి

O.S.No.19/2022

Between:

ఎ.రోషన్ అలి మరియు ఇతరులు ...వాదులు

మరియు

మదనపల్లి చాంద్‌బాషా మరియు ఇతరులు ...ప్రతివాదులు

To,

D3) మదనపల్లి జబివుల్లా @ బి.జబీవుల్లా S/o చాంద్‌బాషా, డోర్‌నెం:9-227-2, ఫస్ట్‌ఫ్లోర్, మేకలమాబు వీధి, కదిరి, శ్రీసత్యసాయి జిల్లా.

మూడవ ప్రతివాదికి దావా సమను

పై దావాలో మూడవ ప్రతివాది అయిన మీకు ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా మీ హాజరు నిమిత్తమై పై కోర్టువారు పై దావాను 6-12-2022వ తేదికి వాయిదా వేసియున్నారు. కావున మీరు 6-12-2022వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరుకావలయును. అట్లు హాజరుకాని పక్షములో పై దావాను పై కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

స్థలం:కదిరి
వాయిదా:6-12-2022.

ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, బి.ఎ., బి.ఎల్.,
వాదుల తరపు వకీలు, కదిరి, శ్రీసత్యసాయి జిల్లా.

నెహ్రూ అడుగుజాడల్లో నడుద్దాం


చెక్కును అందజేస్తున్న నాయకులు

ఆలయ నిర్మాణానికి వైస్‌చైర్మన్ వితరణ

హిందూపురం : పురపాలక సంఘ పరిధిలోని 14వ వార్డులోనిపోచనపల్లి వద్ద ఉన్న పెద్ద తిరుమల కొండప్ప దేవాలయంలో నిర్మిస్తున్న ఆలయ మంటప నిర్మాణానికి వైస్ చైర్మన్ బల రామిరెడ్డి వితరణ చేశారు. రూ.1,00,016 ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ నిర్వహకులకు సోమవారం చెక్ రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున రెడ్డి, మంజునాథ్ రెడ్డి, గంగి రెడ్డి, ఆనందప్ప, చిన్నప్ప రెడ్డి, జెకె ఆనంద్ రెడ్డి, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించండి

లేపాక్షి : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ మేరకు వారు పంచాయతీ కార్యదర్శి నాగేంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు ధనలక్ష్మి, సుధా, శివమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం

తనకల్లు : మండల కేంద్రంలోని తారకరామ నగర్‌లో పారిశుధ్యం పడకేసింది. వీధులు అపరిశుభ్రంగా ఉన్నాయని పలుమార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కాలనీవాసులు విమర్శిస్తున్నారు. ఈ వీధిలోనే రెండు ప్రైవేటు పాఠశాలలు. అంగన్వాడీ కేంద్రం ఉందని చెప్పారు. ప్రతినిత్యం చిన్నపిల్లలు వీధిలో వెళ్తూంటారని మురుగునీటి రోడ్లపై వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. అంతేకాకుండా కాలనీలో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు, పిచ్చి మొక్కలు పెరిగాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కాలనీవాసులు కోరుతున్నారు.


ధర్మవరంలో విద్యార్థినుల నృత్యప్రదర్శన



ముదిగుబ్బలో విద్యార్థుల వేషధారణ

ధర్మవరం టౌన్ :ప్రతి విద్యార్థి మాజీ ప్రధాని నెహ్రూ అడుగు జాడల్లో నడవాలని వన్‌టౌన్ సీఐ సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బిఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు మంచి నడవడిక, క్రమశిక్షణను అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉమాపతి, కౌన్సిలర్ చెలిమి పెద్దన్న, లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు వెంకటస్వామి, అధ్యకులు చందా నాగరాజు, కార్యదర్శి గూడూరు మోహన్‌దాస్, సభ్యులు మెటికల కుళ్లాయప్ప, గూడూరు రాజగోపాల్, ఉట్టి శివప్రసాద్, గోసే రాధాకృష్ణ, ముక్తాపురం కృష్ణ, శాగా సురేష్, పాఠశాల కమిటీ ఛైర్మన్ బైముతక రమణ ఉపాధ్యాయ, ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.

అలాగే ఉషోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ చాంద్‌బాషా ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో కేక్ కోయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలడైరెక్టర్లు డాక్టర్ సుబ్బారావు, పోలాప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే కాకతీయ విద్యానికేతన్‌లో పాఠశాల కరస్పాండెంట్ నిర్మలా జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శెట్టిపి సూర్యప్రకాశ్‌రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని యశోద పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవాన్ని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఘనంగా నిర్వహించినట్లు పాటశాల డైరెక్టర్ పథ్వీరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అనూఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

రామగిరి : మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతీప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు ఎల్.శ్రీధర్‌నాయుడు, గుర్రం శీను, మనోహర, శ్రీరాంనాయక్, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని పివిఎస్ పాఠశాలలో సోమవారం జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ టీవీఎస్ నాయుడు తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

తాడిమర్రి : మండలంలోని గ్రంథాలయ కార్యాలయంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ జయంతిని పురస్కరించుకుని సోమవారం బాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎస్.రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు ఎంజీ.రత్నం, డి.ఆనంద్‌కుమార్, ప్రతాప్, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శాఖ గ్రంథాలయ అధికారి బొజ్జే నాయక్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం పురస్కరించుకొని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని నిర్వహించారు అనంతరం జిల్లా పరిషత్ బాలురు ఉన్నంత పాఠశాలలో విద్యార్థులతో గ్రంథాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు

ధర్మవరం టౌన్ : పట్టణంలోని బాబూజగ్జీవన్‌రామ్ నగర్‌లో ఉన్న ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో సోమవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రంథాలయ అధికారిణి అంజలి సౌభాగ్యవతి, కౌన్సిలర్ గజ్జల శివ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయ ఛైర్‌పర్సన్ ఉమామోహన్‌రెడ్డి, కార్యదర్శి రమా, డిప్యూటీ లైబ్రేరియన్ సుబ్బరత్నమ్మ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రమణానాయక్, శివమ్మ, గంగాధర్, ఉపాధ్యాయులు చంద్రకళ, ముకుంద, గీత, శివమ్మ, గంగాధర్‌నాయక్, పాఠకులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో మరింత సమాచారం

ప్రజాశక్తి-హిందూపురం

టెక్నాలజీ గురువుకు ప్రత్యామ్నాయం కాదని అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ, ఉపాధ్యాయుల సహకారంతో మరింత సమాచారాన్ని పొందవచ్చని ఎన్ఎస్‌పిఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి పేర్కొన్నారు. స్టూడెంట్ ఇండక్షన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కళాశాలలో ఆన్లైన్ తరగతులు-ఆఫ్ లైన్ తరగతులు అనే అంశం మీద చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతు ఆన్‌లైన్ బోధనకు అనేక పరిమితులున్నప్పటికీ, పాండమిక్ కాలంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వారధిగా నిలిచింది ఆన్‌లైన్ విధానమే అన్నారు. అయితే ప్రత్యక్షంగా పాఠం చెప్పే టీచరు విద్యార్థులను పర్యవేక్షణ చేసినట్లుగా ఆన్‌లైన్‌లో ఈ చర్చలో దాదాపు పన్నెండు మంది విద్యార్థినులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండక్షన్ సమన్వయకర్త వెంకటేశులు, అధ్యాపకులు యశోదా రాణి, శ్రీలక్ష్మి, సరస్వతి, సుభాషిణి, రామన్న పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.



చర్చాగోష్టిలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థినులు

ఇళ్ల నిర్మాణాల్లో నిర్లక్ష్యం


టేకులేడు జగనన్న కాలనీ దుస్థితి చూపుతున్న జనసేన నాయకులు


వినతిపత్రం అందజేస్తున్న సోమందేపల్లి నాయకులు

కొత్తచెరువు : జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు నత్త నడకన సాగుతున్నాయని జనసేన పార్టీ మండల కన్వీనర్ పూల శివప్రసాద్ విమర్శించారు. ఇళ్ల నిర్మాణాలపై జరుగుతున్న జాప్యంపై సోమవారం స్థానిక తహశీల్దార్ రామాంజనేయులు రెడ్డికి, సచివాలయ కార్యదర్శులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సల్లప్ప, నరేంద్ర, గంగాద్రి, చింతలప్ప, తేజ తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని జనసేన నాయకులు కోరారు. ఈ మేరకు ఆపార్టీ మండల అధ్యక్షులు జబీవుల్లా షేక్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్, సచివాలయాల అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులుకొల్లప్ప, శ్రీనివాస్ రెడ్డి, రవి, పరమేష్, శిరీష, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : టేకులోడు క్రాస్ వద్ద గల జగనన్న కాలనీలోకి గురుకుల పాఠశాక నుండి చేరుతున్న మురికి కాలువను తొలిగించాలని జనసేన జిల్లా కార్యదర్శి ఎల్ ఐ సి రమణ డిమాండ్ చేశారు, జగనన్న ఇళు ప్రజల కన్నీరు అనే కార్యక్రమం లో బాగంగా మండలంలోని టేకులోడు క్రాస్ లో గల జగనన్న కాలనీలో నాయకులు పర్యటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నా ప్రవీణ్ , అంజినేయులు, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన తెలుగుయువత నాయకులు


నారాలోకేష్‌తో తెలుగుయువత నాయకులు

బుక్కపట్నం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను నియోజకవర్గ తెలుగు యువత నాయకులు సోమవారం ఉండవల్లిలోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా తెలుగు యువత నాయకులతో నారా లోకేష్ మాట్లాడారు. స్థానిక రాజకీయాలపై చర్చించఆరు. తాను చేపట్టబోయే పాదయాత్ర గురించి వివరించారు. అదేవిధంగా నియోజవర్గంలోని తెలుగు యువత నాయకులకు దిశా నిర్దేశం చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మనోహర్, ఉపాధ్యక్షులు బోలె సుధీర్, మురళి, మధుసూదన్ రెడ్డి, చిట్టి , మహేష్ రెడ్డి , శివప్రసాద్ రెడ్డి, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు :ఉండవల్లిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను పుట్టపర్తి నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు వైవి మురళి సోమవారం కలిశారు. 2023 జనవరి 27వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా లోకేష్ పాదయాత్ర నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని తెలుగు యువత నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. క్రమశిక్షణతో పార్టీ కోసం ఐక్యతగా పనిచేయాలని లోకేష్ స్థానిక నాయకులకు సూచించారు.

ఓబుల దేవర చెరువు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో పుట్టపర్తి నియోజకవర్గ తెలుగు యువత కమిటీ నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఓబులరెడ్డి, ప్రధాన కార్యదర్శి మనోహర్, ఉపాధ్యక్షులు మురళి, బొల్లె సుధీర్, కార్యదర్శులు చిట్టి, మధుసూదన్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి బడా మహేష్ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.